క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



నగదు అందజేస్తున్న దాతలు

చీపురుపల్లి: పట్టణంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి రిటైర్డ్ డీఐజీ కిమిడి రాజరత్నంనాయుడు,పద్మావతి కుమారులు కిరణ్‌కుమార్,వరుణ్‌కుమార్ రూ.1,00,116 ఆర్థిక సహాయం చేశారు. నగదును ట్రస్టు సభ్యులు శ్రీనివాసరావు, రవి, అప్పికొండ ఆదిబాబుకు సోమవారం అందజేశారు.

శరవేగంగా అభివృద్ధి పనులు



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్

గుర్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయానికి మంజూరైన రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నట్లు దమరసింగి సర్పంచ్ మీసాల కల్యాణి తెలిపారు. దమరసింగిలో సీసీ కాలువలు,గ్రావెల్‌రోడ్డు పనులను పంచాయతీ కార్యదర్శి చిన్నారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు మీసాల ప్రసాద్ తో కలసి సోమవారం ఆమె పరిశీలించారు.

గడ్డివాము దగ్ధం

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో అల్లూరి శ్రీనివాస రాజుకు చెందిన గడ్డివాము దగ్ధమైంది. గజపతినగరం అగ్నిమాపక సిబ్బందికి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఎవరో సిగరెట్ తాగి పడేయడంతో ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.40 వేల నష్టం జరిగి ఉంటుందని అంచనా.

బాధ్యతగా పనిచేయండి...



వలంటీర్లకు నియామకపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, ఏఎంసీ చైర్మన్

బొండపల్లి: కొత్తగా నియమితులైన వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ చల్ల చలంనాయుడు,ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు రాపాక సూర్యప్రకాశరావుసూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు నియామకపత్రాలు అందజేశారు. దేవుపల్లి ఎంపీటీసీ రాపాక వెంకటలక్ష్మి, రాపాక మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

విచారణ



విచారణ నిర్వహిస్తున్న డిప్యూటీ కలెక్టర్ సుదర్శన్ దొర

జామి: గంట్యాడ మిల్లర్లు ధాన్యం కొనుగోలు సమయంలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ సుదర్శన్ దొర విచారణ చేపట్టారు. రైతుల నుంచి వివరాలుతెలుసుకున్నారు. నివేదికను కలెక్టర్‌కు అందిస్తానని తెలిపారు. తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, ఎంపీడీఓ సతీష్, సీఎస్‌డీటీలు ఇందిర,రవిశంకర్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం



ఎంపీడీఓను సన్మానిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, సచివాలయ సిబ్బంది

వేపాడ: 'చిట్టి గురువులు' కార్యక్రమం అమలులో బెస్ట్ ఫెర్మార్ అవార్డును అందుకున్న ఎంపీడీఓ కె.ఎస్.ఎన్.కె.పట్నాయక్‌ను మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్డీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, గ్రామసచివాలయ సిబ్బంది ఎంపీడీఓకు అభినందనలు తెలిపారు.

భోజనాల పరిశీలన

వేపాడ: చినగుడిపాల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను ఎంపీడీఓ పట్నాయక్ సోమవారం పరిశీలించారు.

తెగుళ్లపై అప్రమత్తం

దత్తిరాజేరు: అపరాల పంటలైన పెసర, మినుము పంటలకు ఆశించే తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఓ అనురాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చ పురుగు, బూడిద పురుగు సోకినట్లైతే లీటర్ నీటిలో మిల్లీ గ్రామ్ ప్రాపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మచ్చల పురుగులు మొగ్గ దశలో సోకి పిందెలను తినేస్తాయన్నారు. వీటి నివారణకు లీటర్ నీటిలో 0.4 గ్రాముల ఎమోమెక్టిన్, బెంజోయేట్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

పార్టీ బలోపేతానికే గృహ సారథుల నియామకం

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, నాయకులు



గంట్యాడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం/బొండపల్లి/గంట్యాడ: వైఎస్సార్ సీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికే గృహసారథులను నియమిస్తున్నట్లు గజపతినగరం ఎమ్మె ల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు మండలాల పార్టీ సచివాలయ స్థాయి కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులతో, గంట్యాడ మండల నాయకులతో గంట్యాడ లో వేర్వేరుగా సోమవారం విస్తృతస్థాయి సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ 50 కుటుంబాలకు ఇద్దరు చొప్పున గృహసారథుల నియామకం సంక్రాంతి పండగలోగా పూర్తి చేయాలన్నారు. ఒకటి, రెండు రోజుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా సమావేశమై ప్రజలతో సత్సంబంధాలు కలిగిన యువకులను గృహ సారథులుగా ఎంపిక చేయాలని సూచించారు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లను కో–ఆర్డినేట్ చేయడానికి మండలానికి ఒక కన్వీనర్‌ను కూడా నియమి స్తామని చెప్పా రు. అదేవిధంగా మండల కమిటీలు, జిల్లా కమిటీల నియాయకం కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోనే నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అది కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా పని చేసి వచ్చే ఎన్నికల్లో మళ్లీ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పను లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందకపోతే వారి వివరాలు సేకరించి పథకాలు అందేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీరాజు, సీనియర్ నాయకుడు నారాయణమూర్తి రాజు, గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి మండలాల జెడ్పీటీసీలు గార తవుడు, రౌతురాజేశ్వరి, రాపాక సూర్యప్రకాశరావు, దత్తిరాజేరు, బొండపల్లి ఎంపీపీలు గేదెల సింహాద్రి అప్పలనాయుడు, చల్ల చలం నాయుడు, గజపతినగరం,దత్తిరాజేరు మండలాల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, కడుబండి రమేష్ నాయుడు, గజపతినగరం ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, గజపతినగరం పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, బొండపల్లి మాజీ ఎంపీపీ బండారు బంగారం, పార్టీ మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, సీనియర్ నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, పల్లిసంజీవరావు, రెడ్డి పద్మావతి, సామంతుల పైడిరాజు, మంత్రి అప్పలనాయుడు బొద్దల చిన్నంనాయుడు పాల్గొన్నారు.

- గంట్యాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, నాయకులు ఎం.ఎల్.ఎస్.రాజు, కొండపల్లి కొండలరావు, లచ్చిరెడ్డి కృష్ణ, కిలపర్తి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంకల్పయాత్రకు నాలుగేళ్లు

ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గజపతినగరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జనసేన, టీడీపీ ముసుగులు తీసేశాయి

ఇన్నాళ్లూ ముసుగు వేసుకుని ఒకే ఎజెండాతో రాజకీయం చేసిన జనసేన, తెలుగుదేశం పార్టీల అధ్యక్షులు పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడు పరామర్శపేరుతో ఆదివారం ఆ ముసుగు తీసేశారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య విమర్శించారు. టీడీపీ, జనసేనతో పాటు ఎంత మంది కలిసి వచ్చినా సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. వీరి కుట్ర, కపట రాజకీయాలను రాష్ట్ర ప్రజలు గమ నిస్తున్నారని, వీరి మధ్య బంధాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు ప్రయోజనాల కోసమే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని పెట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. వారి కుట్ర రాజకీయాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు.

వాసవీ క్లబ్‌లకు కొత్త కార్యవర్గాలు..



ప్రమాణ స్వీకారం చేసిన వాసవీ మెగా క్లబ్ కార్యవర్గ సభ్యులు

శృంగవరపుకోట: పట్టణంలోని సుబ్బరామిరెడ్డి కల్యాణ మంటపంలో వాసవీ క్లబ్బుల కొత్త కార్యవర్గాల ఎంపిక, ప్రమాణ స్వీకార కార్యక్రమాలను ఆదివారం రాత్రి వేడుకగా నిర్వహించారు. ఘనంగా నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవానికి గోల్డెన్‌స్టార్ కేసీజీఎఫ్ ఆత్మకూరు సతీష్, సిల్వర్‌స్టార్ కేసీజీఎఫ్ ఎ.రత్నావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాసవీ మెగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా హనుమాలశెట్టి నానాజీ, ఆదిమూలం రాము, కోడేటి మూర్తి.. వాసవీ వనితా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా దాసరి కామేశ్వరి, ఆదిమూలం శ్రావణి, పి.రమాదేవి.. వాసవీ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా ఆదిమూలం సాయికుమార్, ముప్పిడి శివకుమార్, ఉప్పల విజయ్ కుమార్‌తో పాటు ఆయా కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, వాసవీక్లబ్‌లు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడంతో పాటు ఆర్య వైశ్య ఐక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశా రు. క్యాబినెట్ సెక్రటరీ వి.జగన్‌మోహన్, ట్రెజరర్ కె.వెంకటరావు, కోఆర్డినేటర్ బి.సీతామహలక్ష్మి, వైస్ గవర్నర్ ఎ.సాంబమూర్తి, జోనల్ చైర్మన్ బాలనాగు శ్రీనివాస్, రీజియన్ సెక్రటరీ ఆదిమూలం హరీష్‌కుమార్, రీజనల్ చైర్మన్ వి.సుశీల, కేసీజీఎఫ్ వాసవీయన్ స్వప్న పాల్గొన్నా రు.

రూ. 80 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం



చురుగ్గా సాగుతున్న రోడ్డు పనులు

దత్తిరాజేరు: షికారుగంజి బస్సు స్టాప్ నుంచి ఎస్.చింతలవలస గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నారు. సుమారు కిలోమీటరు మేర రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నాబార్డ్ నిధులు రూ.80 లక్షలు మంజూరు చేసిందని, రెండురోజులుగా పనులు జోరుగా సాగుతున్నాయని సర్పంచ్ కంది పద్మావతి సోమవారం తెలిపారు. బీటీ రోడ్డు కోసం గత పాలకులను పలుమార్లు గ్రామస్తులు కోరినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య చొరవతో రోడ్డు మంజూరు కా వడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయాల నిర్మాణానికి రూ.1.60 కోట్లు మంజూరు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని 16 గ్రామాల్లో దేవాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఒక్కో ఆలయానికి రూ. 10 లక్షలు చొప్పున రూ.1.60 కోట్లు నిధులు మంజూరు చేసిందని ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. చుక్కవలసలో అయ్యప్ప ఆలయం, శివరాం, తోండ్రంగి,రేగటి అగ్రహారంలో శివాలయా లు, నడిపేనపేట, దేవాడ, వాల్లెపేట, విజయరాంపురం, బాగువలస, ఏనుగువలస, మందిరవలస లో రామాలయాలు, గరివిడి, వెదుళ్లవలసలో శ్రీకృష్ణాల యాలు, కె.పాలవలసలో పైడితల్లి అమ్మవారి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు ఆయా గ్రామాల ప్రజల తరపున విశ్వేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

సీఎం జగన్ పాలన చరిత్రలో నిలిచిపోతుంది



వైఎస్సార్ విగ్రహం నిర్వహించిన సంబరాల్లో నాయకులు

చీపురుపల్లి: పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ము ఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజారంజక సంక్షేమ పాలన దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష అన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు జ గన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర పూ ర్తయి నాలుగేళ్లు అయిన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు నిర్వహించారు. దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ జగన్ మో హన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సీఎం అయిన మూ డేళ్లలోనే 98 శాతం హామీలు అమలు చేశారని అన్నా రు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధారాణి, ఉపసర్పంచ్ బెల్లాన శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, రాజారావు, అధికార్ల శ్రీనుబాబు, రేవల్ల సత్తిబాబు, దాలయ్య, అప్పలనాయు డు, కరణం ఆది, కొమ్ము చిరంజీవి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

వేపాడ: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై పంచాయతీల పాలకులు దృష్టిసారించాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు సూచించారు. కుమ్మపల్లిలో సర్పంచ్ నాడు అరుణ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పాలకవర్గం సమష్టిగా గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. అలాగే కె.ఆర్.పేట, జగ్గయ్యపేట, ఆకులసీతంపేట, చినగుడిపాల, ముకుందపురం, చామలాపల్లి, నల్లబిల్లిలో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు.

టీడీపీలో చేరికలంతా బోగస్..

బొండపల్లి: మండలంలోని కనిమెరక, ఎం.కొత్తవలస గ్రామాలకు చెందిన పలువురు వైఎస్సార్ సీపీని వీడి టీడీపీలో చేరినట్లు వస్తున్న ప్రచారం అంతా బోగస్సేనని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కనిమెరక గ్రామానికి చెందిన గొర్లె సత్యవతి, తదితరులు.. ఎం.కొత్తవలస గ్రామానికి చెందిన దాసరి శ్రీను, తదితరులు వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరినట్లు చేసుకుంటున్న ప్రచారం వాస్తవం కాదన్నారు. వీరంతా టీడీపీ కార్యకర్తలేనని, గొర్లె సత్యవతి గతంలో టీడీపీ తరఫున ఎంపీటీసీగా కూడా పనిచేసిందని తెలిపారు. తమకు ప్రజాబలం లేకనే టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

మెరకముడిదాం: మండల పరిధిలో 2020 – 2021, 2021 – 2022 సంవత్సరాలలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్వహించిన పనులకు సంబంధించి ఇటీవల సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసింది. దీనికి సంబంధించి గ్రా మాల్లో గ్రామసభలను కూడా నిర్వహించారు. ఈ తనిఖీలకు సంబంధించి సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ ఎస్. పెద అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరా రు.

జాబ్‌మేళాలో 60 మంది ఎంపిక

శృంగవరపుకోట: స్థానిక పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసీ, ఏపీ ఎస్ఎస్‌డీసీ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.కేశవరావు తెలిపారు. జేకేసీ కో–ఆర్డినేటర్ జి.ఈరన్న మాట్లాడుతూ మేళాకు 300 మందికి పైగా యువత హాజరయ్యారని, వీరిలో 60 మందిని ఆర్‌ఎండ్‌ఆర్ ఎక్జిమ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎంపిక చేసి నియామకపత్రాలు అందజేసిందని చెప్పారు. నైపుణ్యం ఉన్న గ్రామీ ణ యువతను క్షేత్రస్థాయిలో ఎంపిక చేసుకోవటం సంతోషంగా ఉందని ఆ సంస్థ సీఈఓ ఎస్.కిరణ్ చెప్పారు. ఏపీఎస్ఎస్‌డీసీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ భాస్కర్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సీప్రోగ్రామింగ్‌తో ఉద్యోగ అవకాశాలు

చీపురుపల్లిరూరల్(గరివిడి): సీప్రోగ్రామింగ్‌లో పట్టు సాధించే విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గరివిడి అవంతి సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువాజయప్రసాద్ అన్నారు. కళాశాలలో సీప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌పై కొద్ది రోజులుగా నిర్వహించిన వర్క్‌షాప్ సోమవారంతో ముగియడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. రిసోర్స్ పర్సన్ కె.రవిశంకర్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, కళాశాల ఏఓ అనిల్‌కుమార్, సీఎస్ ఈ విభాగాధిపతి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

చీపురుపల్లి: మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భద్రత

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస రూరల్: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస రూరల్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న సంక్షేమ పథకాలు పేదల జీవనానికి ఆర్థిక భద్రత కల్పిస్తున్నాయని ఎస్. కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అప్పన్నపాలెం పంచాయతీలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వ హించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నా యా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. సంధ్యాదేవి అనే దివ్యాంగ మహిళ తాను ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నానని, తనకు పింఛన్ ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ స్పందనలో దరఖాస్తు చేయించడంతో పాటు పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజాసంక్షేమంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజీపడరని, ఎన్నికల హామీల్లో 98 శాతం ఇప్పటికే అమలు చేశారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీనివాసరావు, మండల నాయకుడు ఐతంశెట్టి అనీల్, సర్పంచ్ కోన దేముడు, ఎంపీటీసీ మానూరు శివ ప్రసాద్, నాయకులు కొట్యాడ శ్రీను, ఆతవ రమేష్, ఎ.సంతోష్ కుమార్, జామి సాల్మాన్‌రాజు పాల్గొన్నారు.

నేడు సోంపురంలో..

వేపాడ: మండలంలోని సోంపురం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ బొత్స మోహనరావు, నాయకులు

మెరకముడిదాం: రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని యాడిక మాజీ సర్పంచ్ బొత్స మోహనరావు అన్నారు. గ్రామంలో ఇటీవల ఆర్‌ఈసీఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల విద్యుత్ కష్టాలు తీర్చిన మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పాచిపెంట బలరాం, పలువురు రైతులు, ఆర్‌ఈసీఎస్ అధికారులు పాల్గొన్నారు.

• పౌష్టికాహారం తప్పనిసరి



వేపాడ: గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న డాక్టర్ సతీష్‌కుమార్, వైద్య సిబ్బంది



జామి: గర్భిణిని పరీక్షిస్తున్న చేస్తున్న వైద్యాధికారి భాగ్యరేఖ

జామి: గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహా రం తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధి కారి భాగ్యరేఖ తెలిపారు. పీఎంఎస్ఎంఏ కా ర్యక్రమంలో భాగంగా గర్భిణులకు సోమ వా రం వైద్య పరీక్షలు నిర్వహించారు. 68 మంది ని పరీక్షించి, 24 మందిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించారు.

45 మందికి పరీక్షలు

వేపాడ మండలంలో బొద్దాం పీహెచ్‌సీలో డాక్టర్ సతీష్ కుమార్ 45 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. గర్భిణులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయించుకోవాలని, విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి ఆధ్వర్యంలో గర్భిణులకు భోజనాలు అందించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా పారిశుధ్య పనులు



రాగోలులో పారిశుధ్య పనులు చేయిస్తున్న సర్పంచ్ బంగారునాయుడు

గుర్ల: మండలంలోని రాగోలులో సర్పంచ్ చందక బంగారునాయుడు ఆధ్వర్యంలో సోమ వారం పారిశుధ్య పనులు నిర్వహించారు. కాలువల్లోని మురుగు తొలగించడంతో పాటు రోడ్లకిరువైపులా ఉన్న చెత్తను ఏరివేశారు. అలాగే వీధి లైట్లు కూడా వేసినట్లు సర్పంచ్ తెలిపారు.

జె.గుమడాంలో..

బొండపల్లి: మండలంలోని జె.గుమడాంలో సర్పంచ్ మంత్రి చిన్నమ్మలు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. మురుగునీటి కాలువల్లో మురుగును తొలగించడంతో పాటు కాలువల్లో బ్లీచింగ్ పిచికారీ చేశారు.

క్రీడలతో ఐక్యత పెంపు



పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్, శారద కర్మాగారం ప్రతినిధులు

కొత్తవలస: క్రీడలతో యువత మధ్య ఐక్యత ఏర్పడుతుందని, జాతీయ భావాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని తహసీల్దార్ దేవుల పల్లి ప్రసాదరావు అన్నారు.మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శారదా మెంటల్స్ కర్మాగారం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ పోటీలను కర్మాగార జనరల్ మేనేజర్ ప్రభాత్‌మోహన్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. పోటీలకు మండలం లోని వివిధ గ్రామాల నుంచి 34 జట్లు పాల్గొంటున్నాయని, ఈనెల 11వ తేది వరకు లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేత జట్టుకు లక్షరూపాయలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.50 వేలు, తృతీయస్థానంలో నిలిచిన జట్టుకు రూ. 10వేలు నగదుతో పాటు ట్రోఫీలను ప్రధానం చేయనున్నట్లు కర్మాగార యాజమాన్యం తెలిపింది. అలాగే పోటీల్లో పాల్గొంటున్న ప్రతీ జట్టుకు రెండు వాలీ బాల్‌లు, ఒక నెట్ అందజేయనున్నారు. పోటీలకు రిఫరీలుగా వాలీబాల్ జాతీయస్థాయి కోచ్ గవర సూరిబాబు, దెందేరు హైస్కూల్ పీడీ కృషంరాజు వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో కర్మాగార ప్రతినిధులు సన్యాసిరావు,గుల్లిపల్లి శంకరరావు, కొత్తవలస పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, కాటకాపల్లి సర్పంచ్ పీతల కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మదీన అప్పలరామ్, పలువురు జాతీయ,రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లోక్‌సత్తా కార్యదర్శి ప్రసాద్, తదితరులు

శృంగవరపుకోట: నిబద్ధతతో విధులు నిర్వహిస్తుండడంతో పాటు తమ పిల్లలను కూడా తాము పని చేస్తున్న పాఠశాలల్లోనే చదివిస్తూ పదిమందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచిన ఇద్దరు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కొట్టంశెట్టి శ్రీనివాసరావు, గుడిగళ్ల జానకీరామ్‌ను లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి ప్రసాద్ తదితరులు సన్మానించారు. భర్తాపురం పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాయవానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కొట్టంశెట్టి శ్రీనివాసరావు, అంబాదాసుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గుడిగళ్ల జానకీరామ్ తమతో పాటూ తమ పిల్లలను వారు పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలకు నిత్యం తీసుకెళ్తూ, చదువులు చెబుతున్న తీరును లోక్‌సత్తా నేతలు ప్రశంసించారు. ఈ ఉపాధ్యాయులు సర్కారు బడులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచారన్నారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు కె.వెంకటరమణ, కె.సత్యనారాయణ, కె.శ్రీను పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత



మృతురాలి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ శిరీష, నాయకులు

చీపురుపల్లి: పట్టణంలోని దేవాంగులవీధికి చెందిన పి.సావిత్రి ఇటీవల మరణించడంతో వైఎస్సార్ బీమా యోజన పథకం కింద రూ. లక్ష మంజూరు కాగా, సంబంధిత చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష సోమవారం అందజేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ పేద కుటుంబాల్లో యజమాని మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా వైఎస్సార్ బీమా ఆదుకుంటుందని చెప్పారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పతివాడ రాజారావు, గిరడ రాందాసు, సువ్వాడ అప్పలనాయుడు, ఆది, రౌతు పైడిరాజు పాల్గొన్నారు.